294.134
మం త్ర
74541

మంత్రపుష్పం

74541

శ్రీ రస్తు

మంత్ర పుష్పము సస్వరము

విద్యా – భాషాప్రవీణ, విద్వాన్
బ్ర|| శ్రీ పరాయితం కృష్ణమూర్తి శాస్త్రి, M.A.
గారి, తాత్పర్య సహితము

*

2001

శ్రీరామా పబ్లిషర్స్

15-1-513, సిద్ధిఅంబర్ బజార్
హైదరాబాదు-500 012

సర్వహక్కులు : శ్రీ పబ్బా శంకరయ్య ఫ్యామిలిట్రస్ట్ వారివి

Cat 48411

సూచన:— ఈ గ్రంథము యొక్క సర్వహక్కులు మావైయున్నం— దున ఇందలి విషయములనుగాని మ్యాటర్నుగాని ఫోటోస్కిప్పనైన వేరేవిధముగనైన వివ్వరు మాఅనుమతి లేకుండగా వాడుకొనరాదు, సొంతంచేసుకొనరాదు. అటులెవ్వరైనా చేసినట్లు బుజువైనచో వారిపై చట్టరీత్యా సర్వ తీసికొనగలము. అని తెలియజేయుచున్నాము.



మ న వి

ఆస్తిక మతావలంబులకు భగవదారాధనము నిత్యకృత్యములలో నొకటి. ఆరాధ్య దేవతలను షోడశోపచార పూజలతో నర్చించి, నమస్కరించుట యాచారమై యున్నది. ఆ షోడశోపచార పూజలలో మంత్రపుష్పమొక యంగము. మంత్రపుష్ప సమర్పణ లేనిదే యే పూజయు పరిపూర్ణమనిపించుకొనదు.

మన దేశమింకను నాస్తికము గాలేదు. ఆస్తికులైనవారెల్లరు భగవదారాధన మొనర్చుచునేయున్నారు. కాని వారికి తగు దేవతార్చన గ్రంథములు విరివిగ లభించుట లేదు. తత్కారణముగ వారు మంత్రములొచ్చిన ఇతరులపై ఆధారపడుటయో లేక మంత్ర లోప మొనర్చుటయో జరుగుచున్నది. అందువలన ఆస్తిక మతావలంబకులకు మేము మాచేతనైనరీతిగ, తోడ్పడవలెనను ఆకాంక్షతో భగవదర్చనకు పంబంధించిన కొన్ని గ్రంథములు ప్రచురించితిమి. ఆ చిరుప్రయత్నమున వెలువడినదే ఈ మంత్రపుష్పము.

ఈ చిన్న పుస్తకమును మేము ఇదివరకు లభ్యమగు పుస్తకములకన్న మిన్నగ నుండునట్లును, దాని నుపయోగించువారి కెక్కువ ప్రయోజనము కలుగు నట్లుగను సిద్ధపరచితిమి.

ఆ ప్రయత్నమున ముందు చెప్పకోదగ్గది మంత్రస్తోత్రమున కేలాటి అడ్డు కల్గకుండ తాత్పర్యమును మంత్రమున కెదురు పుటలో నమర్చితిమి. తాత్పర్యమును చదువువారికి తబ్బి బ్బు కలుగుకుండునట్లుగ మంత్రపుష్పములను విడదీసి వానికి వరుస సంఖ్య వేసి ఆ సంఖ్యను తాత్పర్యము చివర చూపించితిమి. ఇదివరకు దొరుకు పుస్తకముల కంటెను ఈ పుస్తకమున మరికొన్ని మంత్రములను జేర్చి ఈ మంత్రపుష్పమును సంపూర్ణవిలసిత పుష్పముగ రూపొందించితిమి.

ఆస్తిక మహాశయులు మా యీ ప్రయత్నమును సార్థకత నొనరించి, నిత్యము ఈ మంత్రపుష్పమును భగవచ్చరణారవిందములయం దర్చించుచు వారు భగవంతుని యను-గ్రహమునకు పాత్రులగుచు, మమ్మింకను వీతాదృశ గ్రంథములను విరివిగ ప్రచురించుటకు ప్రోత్సహించెదరని ఆశించుచున్నాము.

మేముకోరినవేంటనే మాపైదయదలంచి ఈ గ్రంథమును నిర్దుష్టముగా సవరించియిచ్చిన పూజ్యులు నల్లదీగ శ్రీనివాసాచార్యులగారికి బ్రహ్మశ్రీ G.V. మార్తాండ శర్మగారికి మాషక్షమున కృతజ్ఞతాభివందనములర్పించుకొనుచున్నాము.

ప్ర కా శ కు లు.

మంత్ర పుష్పం

ధాతాపురస్తాద్యముదాజహార । శక్రః ప్రవిద్వాన్ప్రదిశశ్చతస్రః ।
తమేవం విద్వా న్నమృత ఇహ భవతి । నాన్యః పంథా అయనాయ
విద్యతే ॥

ఈ మంత్రపుష్పమున విరాట్పురుషుడు వర్ణింపబడెను. ప్రార్థించువారికి సకల శుభముల నతడు ప్రసాదించునని ప్రజాపతి ప్రస్తుతించెను. సకలదిశలందును గల సకల ప్రాణుల సంరక్షకునిగ ఇంద్రుడా పరమాత్మను తెలిసికొనెను. ఏ విద్వాంసుడు ఆ పరమపురుషుని తనకంటె నభిన్ననిగ బ్రహ్మైక్యత్వ విజ్ఞానముచే నెఱుంగునో అతడు అమృతత్వమును పొందును. పరమపురుషుని తెలిసికొనుట తప్ప అమృతత్వ ప్రాప్తికి మార్గాంతరములేదు.

పతాస్రశీర్షం దైవం విశ్వాక్షం విశ్వశమ్భువమ్ ।

విశ్వం నారాయణం దైవమక్షరం పరమం పదమ్ ॥ ౧

అనంత శిరములు, అనంత నేత్రములు కలవాడును, విశ్వమునకు సుఖమును కల్గించువాడును, సర్వప్రాణులకు ఆధారభూతుడును, నిత్యుడును విశ్వశ్రేయమును కూర్చువాడును, మంగళకరుడును, మోక్ష ప్రదాతయునగు నారాయణునకు నా నమస్కారము. ౧

విశ్వతః పరమాన్నిత్యం విశ్వం నారాయణగ్ం హరిమ్ ।
విశ్వమేవేదం పురుషస్తద్విశ్వముపజీవతి ॥ 2

పతిం విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివమచ్యుతమ్ ।
నారాయణం మహాజ్ఞేయం విశ్వాత్మానం పరాయణమ్ ॥ 3

నారాయణ పరోజ్యోతి రాత్మా నారాయణః పరః
నారాయణ పరంబ్రహ్మ తత్త్వం నారాయణః పరః॥ 4

విశ్వరూపుడును, విశ్వాతీతుడును పరమాత్మయు, శాశ్వతుడును మంగళ కరుడునగు నారాయణుడు, విశ్వాధారుడు, శాశ్వతుడును, వేదాదులచే ప్రశంసింపబడినవాడును, మునులచే ప్రస్తుతింపబడినవాడునగు నారాయణుడు, గురు శుశ్రూషాదులచే తెలిసికొనదగిన వాడు. అట్టి సర్వాంతర్యామిరూపుడగు నారాయణునకు నమస్కారము. ఓ 3

నారాయణుడే పరంజ్యోతి. అతడే పరమాత్మ. నారాయణుడే పరబ్రహ్మ. సత్య స్వరూపుడు, సర్వోత్తముడును నారాయణుడే. అట్టి నారాయణునకు నమస్కారము. ఓ

నారాయణ పరోధ్యాతా ధ్యానం నారాయణః పరః ।
యచ్చకించి జ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతేఽపీవా॥ ౫

అన్తర్బహిశ్చతత్సర్వం వ్యాప్యనారాయణస్స్థితః ।
అనన్తమవ్యయం కవిగ్ం. సముద్రేఽన్తం విశ్వశమ్భువమ్॥ ౬

పద్మకోశ ప్రతీకాశగ్ం. హృదయం చాప్యధోముఖమ్ ।
అధోనిష్ట్యా వితస్త్యా న్తే నాభ్యాముపరితిష్ఠతి॥ ౭

ధ్యానమును, ధ్యానించువాడును నారాయణుడే, అనేక కోటి బ్రహ్మాండములు కలవని వినబడునవియు, మనకు కనిపించు లోకముకూడ నారాయణుడే. ౫

నారాయణుడే బాహ్యాభ్యంతరములందంతట నిండియున్నాడు. అతడు నాశరహితుడు, అచ్యుతుడు. అతని ధ్యానము సాగరరూపమగు సంసారమునందు వైరాగ్యమును కల్గించును. అతడు విశ్వమునకు సుఖమును కల్గించువాడు. ౬

నాభికిపైభాగముననను, కంఠమునకు దిగువగను ద్వాదశాంగుళ పరిమాణము గల భాగమున అధోముఖముగల కమలమువంటి హృదయము కలదు. ౭

జ్వాలమ్మాలాకులంభాతి విశ్వస్యాయతనం మహత్ ।
సన్తతగ్ . శిలాభిస్తులమ్బత్యాకోశ సన్నిభమ్॥ ౯

తస్యాన్తేసుషిరగ్ం . సూక్ష్మం తస్మిన్హ్సర్వం ప్రతిష్ఠితమ్ ।
తస్యమధ్యే మహానగ్నిర్విశ్వార్చిర్విశ్వతోముఖః ॥ ౮

సోఽగ్రభుగ్విభజ న్తిష్ఠన్నాహారమజరః కవిః ।
తిర్యగూర్ధ్వమధశ్శాయీ రశ్మ యస్తస్య సన్తతా॥ ౧౦

జ్వాలామాలికలచే ప్రకాశించుచు, నానావిధములగు నాడీ సముదాయములు ప్రవేశించుండు హృదయకమలము నారాయణునకు స్థానము. ౮

ఆ హృదయకమలమున కగ్ర భాగమునందు కొద్దిగ వికసించిన కమలము వంటి కమలము కలదు. అది జీవస్థానము. అందు సర్వము ప్రతిష్ఠింపబడినది. ఆ కమలము మధ్యభాగమునందు అంతట ప్రజ్వలించు వైశ్వానరుడను జఠరాగ్ని కలదు. ౯

ఆ వైశ్వానరుడు భుజించిన ఆహారము ఆయా భాగములలో విభజింపబడి క్రిందుగను, మీదుగను అడ్డముగనున్నది. అందలి కిరణములు ఆపాదమస్తకము వ్యాపించి ప్రకాశించుచున్నవి. ౧౦

సన్తాపయతి స్వందేహమాపాద తలమస్తగః ।
తస్యమధ్యే వహ్నే శిఖా అణీయోర్ధ్వావ్యవస్థితః॥ ౧౧

నీలతోయదమధ్యస్థా ద్విద్యుల్లేఖేవ భాస్వరా ।
నీవారశూకవత్తన్వీ పీతాభాస్వత్యణూపమా॥ ౧౨

తస్యాశ్శిఖాయా మధ్యేపరమాత్మా వ్యవస్థితః ।
సబ్రహ్మ సశివస్సహరి స్సేన్ద్రస్సోక్షరః పరమస్స్వరాట్॥ ౧౩

వైశ్వానరోపాసకు లట్టి దేహకాంతిని సాధింపగలరు. జఠరాగ్ని మధ్య సూక్ష్మమగు జ్వాల పైకెగురుచున్నది. ౧౧

ఆ సూక్ష్మజ్వాల నీలమేఘముల మధ్యనుండి మెఱుపుతీగవలెనున్నది. నీవార ధాన్యపుమొల్లవలె సూక్ష్మమై పచ్చనికాంతితో ఆ జ్వాల అణురూపమున–నున్నది. ౧౨

ఆ జ్వాలకు మధ్యభాగమున పరమాత్మ కలడు అతడే బ్రహ్మ. అతడే రుద్రుడు. అతడే విష్ణువు. ఇంద్రుడును అతడే. అతడు వినాశము లేనివాడు, శాశ్వతుడు, స్వయం ప్రకాశుడు, సర్వాధారుడు. ౧౩

రాజాధిరాజాయ ప్రసహ్యసాహినే ।

నమోవయం వైశ్రవణాయ కుర్మహే ।

సమేకామాన్కామకామాయ మహ్యం ।

కామేశ్వరో వైశ్రవణో దదాతు ।

కుబేరాయ వైశ్రవణాయ। మహారాజాయ నమః॥

భగవంతుడు రాజాధిరాజు. అతడే కామేశ్వరుడు, ఆ భగవంతుడు భక్తులకు సకలాభీష్టముల నొసంగుచున్నాడు. భక్తుల బహువిధస్తోత్రములు వినుట–యందాసక్తి కలవాడును, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుండును అగు శ్రీమన్నారాయణునకు సాష్టాంగ ప్రణామములు. ౧౪

యోపాం పుష్పం వేద । పుష్పవాన్ప్రజావాన్ పశుమాన్భవతి ।

చన్ద్రమ్తావా అపాంపుష్పమ్। పుష్పవాన్ప్రజావాన్పశుమాన్భవతి।

యఏవంవేద । యోపామ్తాయతనంవేద । ఆయతనవాన్భవతి ।

అగ్నిర్వా అపామ్తాయతనం । ఆయతనవాన్భవతి ।

యోఽగ్నే ర్తాయతనం వేద । ఆయతనవాన్భవతి ॥ ౧౫

అవతారిక

ఈ మంత్రపుష్పమున జలములు ప్రశంసింపబడినవి. బ్రహ్మాండాద్యవాంతర సృష్టిక్రమమున జలమే సర్వాధారముగ ప్రశంసింపబడినది. చంద్రమండలము అమృతమయజలము. దేవతలును పరస్పరాశ్రయము వర్తింతురు.

ఎవడు జలమునకు కారణముగ దేవతను, దేవతకు కారణముగ జలము నెఱుంగునో అతడు చంపకాది పుష్పవంతుడు, పుత్రపౌత్రాది సంతతి కలవాడును, గవాశ్వాది పశువులు కలవాడును. చంద్రుడే జలమున కాధారము చంద్రునియందు ఉదకములు ఉదకముల యందు చంద్రుడును కలడు. అగ్ని జలముల కాధారము, సృష్టి. శ్రుతియందు "అగ్నేరాపః" అని అగ్నినుండి జలమవతరించినట్లు చెప్పబడినది. అగ్ని కాధారమును తెలిసికొనినవాడే ముక్తుడు.

ఆప్తోవా ఽగ్నేర్వాయతనమ్ । ఆయతనవాన్భవతి ।

య ఏవం వేద।యోఽపామ్వాయతనం వేద। ఆయతనవాన్భవతి॥

వాయుర్వాఽపామ్వాయతనమ్ । ఆయతనవాన్భవతి ।

మోవామోర్వాయతనంవేద । ఆయతనవాన్భవతి ॥ ౧౬



జలములే అగ్ని కాధారములు. బ్రహ్మాండాది అఖండతర సృష్టి శ్రుతియందు 'ఆపోవా ఇదమాసన్సలిలమేవ' అను వాక్యముచే జలములే సర్వాధారములని చెప్పబడుటచే ఆ జలములే అగ్నికాధారమని తెలియవలయును. ఇట్లు జలాగ్నులు పరస్పరా శ్రయములని తెలియుట ముక్తి హేతువు.

వాయువు జలములకాధారము. వాయువున కాధారము నెఱుంగుట ముక్తి దాయకము.

ఆప్తోవై వాయోరాయతనమ్ । ఆయతనవాన్భవతి ।

యఏవం వేద। యోఽపామాయతనం వేద।ఆయతనవాన్భవతి।

అసౌవై తపన్నపామాయతనమ్ । ఆయతనవాన్భవతి ।

యోముష్యతపత ఆయతనం వేద । ఆయతనవాన్భవతి ।

ఆప్తోవా అముష్యతపత ఆయతనం। ఆయతనవాన్భవతి॥ ౧౪

మహోసృష్టి శ్రుతియందు "వాయోరగ్నిః అగ్నేరాపః" అని యుండుటచే వాయువు నుండి అగ్నియు, అగ్నినుండి నీరు పుట్టినట్లు తెలియును. కాన జలమునకు వాయువు పరోక్షకారణమని దీని భావము. అవాన్తరసృష్టియందు జలమే వాయువునకు ఆధారముగ చెప్పబడినది. వాయుస్థానమే జలస్థానము, జలస్థానమే వాయుస్థానమని అభేదముగ నెఱుంగుట శ్రేయస్కరము. ఈ ప్రకాశించు సూర్యుడే జలమునకాధార మని "ఆదిత్యా జ్జాయతే వృష్టిః" అని స్మృతివాక్యమువలన తెలియుచున్నది. కాని పూర్వోక్తవిధానము ననుసరించి జలములే ఆదిత్యునకాధారములు సూర్యస్థానమే జలస్థానము, జలస్థానమే సూర్యస్థానమని యెఱుంగవలయును.

యఏవం వేద|యోఽపామాయతనం వేద| ఆయతనవాన్భవతి|

చన్ద్రమావా అపామాయతనం | ఆయతనవాన్భవతి |

యశ్చన్ద్రమస ఆయతనం వేద | ఆయతనవాన్భవతి |

ఆప్తోవై చన్ద్రమస ఆయతనం | ఆయతనవాన్భవతి ॥ ౧౮

హిమకిరణములు చంద్రునినుండి కలుగుటచే, చంద్రుడే జలమున కాధారము. అవాన్తరసృష్టియందు జలములే చంద్రున కాధారము. చంద్రస్థానమే జలస్థా–నము. జల స్థానమే చంద్రస్థానము. ఇట్లు తెలిసినవాడు ముక్తుడు. . .. .

యఏవంవేద|యోఽపామాయతనంవేద| ఆయతనవాన్భవతి|

నక్షత్రాణీవా అపామాయతనమ్ । ఆయతనవాన్భవతి ।

యోనక్షత్రాణామాయతనంవేద । ఆయతనవాన్భవతి ।

ఆప్తోవై నక్షత్రాణామాయతనమ్ । ఆయతనవాన్భవతి ॥ ౧౯

మృగశీర్ష – ఆర్ద్ర – పునర్వసు – పుష్యమి – ఆశ్లేష – మఖమున్నగు మహోనక్షత్రయుక్త తిథులలో అధికవృష్టి కన్పించుటచే నక్షత్రములే జలమున కాధారములు. పూర్వోక్తవిధమున ఆ నక్షత్రములకు కూడ జలములే ఆధారము. జలము, నక్షత్రములు పరస్పరాశ్రయములు. ౧౯

య ఏవం వేద| యోఽపామాయతనం వేద| ఆయతనవాన్భవతి|

పర్ణవ్యోవా ఆపామాయతనమ్ । ఆయతనవాన్భవతి ।

యఃపర్ణన్యస్యాయతనం వేద । ఆయతనవాన్భవతి ।

అపో వై పర్ణన్యస్యాయతనమ్ । ఆయతనవాన్భవతి ।

యఏవంవేద| యోపామాయతనంవేద| ఆయతనవాన్భవతి ॥ ౨౦

ప్రత్యక్షముగ కనబడుటనుబట్టి మేఘమే జలమునకు ఆధారము. ఆ మేఘున-
కును జలములే ఆధారము. ఇట్లు మేఘస్థానమే జలస్థానమనియు, జలస్థానమే
మేఘస్థానమని వానికభేదము నెఱిగినవాడు ముక్తుడు. ౨౦

స్తంవత్సరోవా ఆపామాయతనమ్ । ఆయతనవాన్భవతి ।

యస్సంవత్సర స్యాయతనం వేద । ఆయతనవాన్భవతి ।

ఆప్తోవై సంవత్సరస్యాయతనమ్ । ఆయతనవాన్భవతి ।

యఏవంవేద । యోఽప్సునావం ప్రతిష్ఠితాంవేద ।
ప్రత్యేవతిష్ఠతి ॥ ౨౧

వర్షఋతువు ద్వారా సంవత్సరమే జలమునకు ఆధారము. అ. సంవత్స-
రమునకు జలమే ఆధారము సంవత్సరము జలము అన్యోన్యాశ్రయములు
ఏ పురుషుడు జలమునందు స్థిరముగనుండు నావను తెలిసికొనునో అతడు
లోకమున ప్రతిష్ఠను పొందును. భూతాదిలోకములు జలమునందు నావవలె
సుస్థిరములై యున్నవి. ఆవరణముతో కూడిన బ్రహ్మాండము ఘనోదమను
పేరుగల మహాజలమున కలదని పురాణ ప్రసిద్ధికలదు. ఇట్లు జలములే
సర్వాధారములుగ, సర్వాశ్రయములుగ నిందు ప్రశంసింపబడినవి. ౩౧

—:ప్రక్షిప్త మంత్రములు:—

ఓం కిం తద్విష్ణోర్బల మ్తూహ్ః । క్తాదీప్తిః కింపురాయ్ణమ్ ।
ఏకో య్తుద్ధార్యద్దేవ్ః । రైజతీ రోద్దసీ ఉభే । వాతాద్విష్ణోర్బల
మ్తూహ్ః । అక్షరాద్దీప్తి రుచ్యతే । త్రిపదాద్ధార్యద్దేవ్ః । యద్విష్ణో
రేక్ష ముత్తమమ్ ॥ ౨౨

ఏ విష్ణువు అయితే తానొక్కడే అయినప్పటికీ ప్రకాశించునట్టి ఈ భూమ్యం-తరిక్షములను ధరించియున్నాడో ఆ విష్ణువునకు ఆ బలము ఎందుండి లభించినది? ఆ కాంతి ఎక్కడిది? ఆయనకు సహాయకారి అయిన వస్తువు ఏది? అని పృచ్ఛచే ప్రశ్నింపబడి ఈ విధముగ చెప్పబడినది. విష్ణువునకు బలము వాయువు వలన రాబడినది. నాశరహితమైన పరబ్ర-హ్మము వలననే సమస్త ప్రపంచమును ప్రకాశింపజేయు సామర్థ్యముగల కాంతి కలిగినదని చెప్పబడుచున్నది. పరబ్రహ్మము యొక్క నాలుగు అంశములందలి ఒక అంశము ప్రపంచ స్వరూపముకాగా, ప్రపంచముతో సంబంధములేని, కేవలానందకర చైతన్యములయిన మిగిలిన మూడు అంశముల వలన పొంద బడిన సామర్థ్యము చేత ఆవిష్ణువు ఈ ప్రపంచమునంతను ధరించియున్నాడు. ఆ మూడు అంశముల ఏకీకృత చైతన్య స్వరూపమే విష్ణువు యొక్క ఉత్తమ మైన రూపముగా తెలియవలెను. ౨౨

ఓం ఆతనుష్వ ప్రతనుష్వ । ఉద్ధమాధమ సంధమ । ఆదిత్యే చన్ద్రివర్ణానామ్ । గర్భమాధే హియుః పుమాన్ ॥ ఇతస్సిక్తగ్గ్ం సూర్య గతం । చన్ద్రమస్తే రసం కృధి । వారాదం జనయాగ్రేఽగ్నిం । య ఏకో రుద్ర ఉచ్యతే ॥ 23

ఓ ఇంద్రుడా ! నీ స్వరూపమును సమస్త జనులకు అగపఱచి అనుగ్రహింపుము. యజ్ఞ ప్రదేశములందు ప్రత్యక్షము కమ్ము. నీవు వచ్చినట్లు బిగ్గరగను, అభిముఖముగను, అను కూలముగను పలుకుము. పురుషలక్షణములను కలిగిన నీవు ఈవిధముగ యజ్ఞ ప్రదేశములకు వచ్చి హవిర్భాగములను పొందిన వాడవై, పురుషుడు తన బీజమును స్త్రీయందుంచి వివిధముగ

సంతానమును కలిగింపజేయుచున్నాడో, ఆ విధముగ చంద్రునివలె స్వచ్ఛతతో తెల్లగా ప్రకాశించు జలములను బీజమును సూర్యకిరణము లందుంచి వర్షింపజేయుము.

ఓ ఇంద్రుడా! ఏ అగ్ని హోత్రుడయితే ఒక్కడుగ చెప్పబడుచున్నాడో, వరముల నిచ్చు నట్టి ఆ అగ్ని హోత్రుడు మాసన్నిధి మండునట్లు చేయుము. ఆ అగ్ని యందు యజ్ఞయాగాది కర్మలద్వారా ప్రేల్చబడిన ఆజ్యాదిహవిస్సును శుక్రగతముగను, పిమ్మట చంద్రునకు వృద్ధి కలుగునట్లుగను జేయుము.

అగ్నియందు ప్రేల్చబడిన హవిస్సు సూర్యుని బొంది జలరూపమగును. ఆ జలము అంతరిక్షమున నున్న చంద్రునకు, భూమి యందలి ఓషధులకు పుష్టిని కలిగించును. కావున ఈ రెండుక్రమములను నీవు నిర్వర్తించుమని ఇంద్రుని ప్రార్థించుట ఇందలి భావముగానెఱుంగునది. 33

ఓం పురుషస్య విద్మ సహస్రాక్షస్య మహాదేవస్య ధీమహి ।
తన్నోరుద్రః ప్రచోదయాత్ ॥ ౨౪

ఓం తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి ॥
తన్నోరుద్రః ప్రచోదయాత్ ॥ ౨౫

ఓం తత్పురుషాయ విద్మహే వక్రతుణ్డాయ ధీమహి ॥
తన్నోదన్తిః ప్రచోదయాత్ ॥ ౨౬

ఓం తత్పురుషాయ విద్మహే చక్రతుణ్డాయ ధీమహి ।
తన్నోనన్దిః ప్రచోదయాత్ ॥ ౨౭

సహస్ర నేత్రములు కలవాడు మహాదేవుడునగు రుద్రుడు, అతనిని స్మరించుటకు మాకు దృఢబుద్ధిని కల్గించుగాక. ౨౪

తచ్ఛబ్దవాచ్యుడును పరమాత్మయైన మహాదేవుడగు రుద్రుడు నామస్మరణముల యందు మాకభేదబుద్ధిని కల్గించుగాక. ౨౫

తచ్ఛబ్దవాచ్యుడును వక్రతుండుడగు గజముఖుడు బ్రహ్మైక్యైకత్వభావమును దృఢముగ నుంచుగాక. ౨౬

తచ్ఛబ్దవాచ్యుడును, చక్రతుండుడగు నన్దీశ్వరుడు నామస్మరణముల యందు మాకు దృఢమగు నభేద బుద్ధి నొసంగుగాక. ౨౭

ఓం తత్పురుషాయ విద్మహే మహాసేనాయ ధీమహి ।
తన్నషణ్ముఖః ప్రచోదయాత్ ॥ ౨౮

ఓం తత్పురుషాయ విద్మహే సువర్ణపక్షాయ ధీమహి ।
తన్నోగరుడః ప్రచోదయాత్ ॥ ౨౯

ఓం వేదాత్మనాయ విద్మహే హిరణ్య గర్భాయ ధీమహి ।
తన్నో బ్రహ్మ ప్రచోదయాత్ ॥ ౩౦

తచ్ఛబ్దవాచ్యుడును, మహోసైన్యాధిపతియగు షణ్ముఖుడు మా బుద్ధిని నామ—
స్మరణముల యందు దృఢపరచునుగాక. ౨౮

తచ్ఛబ్దవాచ్యుడును, సువర్ణపక్షములుగల గరుడుడు నామస్మరణముల యందు
మాకు దృఢబుద్ధి నిచ్చుగాక. ౨౯

వేదమయుడును హిరణ్యగర్భుడునగు బ్రహ్మ నామస్మరణములందు మాకు
దృఢమగు నభేదబుద్ధిని కల్గించునుగాక. ౩౦

ఓం నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి ।
తన్నో విష్ణుః ప్రచోదయాత్ ॥ 32

ఓం వజ్రనఖాయ విద్మహే తీక్ష్ణదంష్ట్రాయ ధీమహి ।
తన్నోనారసిగ్ం హః ప్రచోదయాత్ ॥ 33

ఓం భాస్కరాయ విద్మహే మహాద్యుతికరాయ ధీమహి ।
తన్నో ఆదిత్యః ప్రచోదయాత్ ॥ 34

నారాయణుడును వాసుదేవుడు సర్వవ్యాపకుడునైన శ్రీమన్నారాయణుడు నామస్మరణములందు మాకభేదబుద్ధిని దృఢపరచునుగాక. 32

వజ్రములవంటి నఖములు తీక్ష్ణదంష్ట్రలుగల శ్రీ నరసింహమూర్తి నామస్మరణముల యందు దృఢమైన అభేదబుద్ధిని కల్గించునుగాక. 33

దితిపుత్రుడును భూలోకమునందు మాత్రమే వెలుగునొసంగు భాస్కరుని తెలిసి కొందుము. త్రిలోకములందును వెలుగును ప్రసాదించు సూర్యుని ధ్యానించు చున్నాము. ఆదిత్యుడు ధ్యానమున మా బుద్ధిని ప్రేరేపించుగాక. 33

ఓం వైశ్వానరాయ విద్మహే లాలీలాయ ధీమహి ।

తన్నో అగ్నిః ప్రచోదయాత్ ॥ 3౮

ఓం కాత్యాయనాయ విద్మహే కన్యకుమారీ ధీమహి ।

తన్నోదుర్గిః ప్రచోదయాత్ ॥ 3౯

సకల పురుషులకు హితునిగ నెవనిని తలంచుచున్నామో సకలదేవతల కగ్ర-
గణ్యుడుగ నుండుటయే ఎవనికి క్రీడగ ధ్యానింతుమో అట్టి అగ్ని మమ్ము
ధ్యానమునందు ప్రేరేపించుగాక. తన యందర్పింపబడిన హవ్యములను అయా
దేవతలకు పొందించుటను బట్టి అతని కగ్నియను పేరు కలిగినది. 3౪

దేదీప్యమానురాలవగు ఓ కుమారీ ! నిన్ను హరి, హరబ్రహ్మేదుల కారాధ్య
దేవతగ తెలిసికొనుచున్నాము. నీవు నీ జనకునకు భుక్తి ముక్తుల
ప్రసాదించుదానవు. నీవు రాక్షసులకు కష్టముచేగాని గోచరించవు. అట్టి
నీవు మమ్ము ధ్యానమునకు ప్రేరేపింపుము. 3౫

సహస్ర పరమాదేవీ శతమూలా శతాఙ్కురా ।
సర్వగ . హరతు మే పాపం దూర్వాదుస్స్వప్ననాశనీ ॥ 36

కాణ్డాత్కాణ్డాత్ప్ర9రోహ న్తీ పరుషః పరుషః పరి ।
ఏవానోదూర్వేప్రతనుసహస్రేణ శతేనచ ।
యాశతేన ప్రతనోషి సహస్రేణవిరోహసి ।
తస్యాస్తేదేవీష్టకేవిధేమహావిషేవయమ్ ॥ 37

(ఇది స్నానమునకంగ భూతమగు మంత్రము. మృత్తికతోపాటు దూర్వాను (గరికను) ధరించుటకు పూర్వము పరింపదగినది.) పవిత్రమొనర్చు పెక్కుసాధనముల కంటె శ్రేష్ఠమైనదియు. దేదీప్యమానయు, పెక్కు మూలములు పెక్కు మొక్కలు గలిగినదియు దుస్స్వప్నమును తొలగించునదియునగు దూర్వాభిమాన దేవత నా పాపము నంతటిని పారద్రోలును గాక. 3౬

పాపహారిణివగు ఓ శ్రుణవిశేషమా! నీవు సర్వకాలములందు మూలము నుండి అంకురించి మరల అయా గెలుపులే మూలములు కాగా అక్కడి నుండి మరల అంకురించి పెక్కు విధములు విస్తరించుచున్నావు. నీ వంశము వృద్ధిచెందు నట్లే, నీవు నాకును పుత్ర పౌత్రాద్యభివృద్ధి కలుగునట్లు చేయుము.

పచ్చని వన్నెతో ప్రకాశించుదానా! భక్తులచే స్తుతింపబడు ఓ తల్లీ! నీవు నీ వంశమును పెక్కువిధముల విస్తరించుకొనుచు, అనంతముఖముల వృద్ధి పొందింపజేయుచున్నావు. నీకు హవిరాదుల నొసంగి నిన్ను సేవింతుము. 38

అశ్వక్రాన్తే రథక్రాన్తే విష్ణుక్రాన్తే వసున్ధరా।

శిరసాధారయిష్యామి రక్షస్వమాంపదేపదే।

భూమిర్ధేనుర్ధరణీ లోకధారణీ।

ఉద్ధృతాఽసిపరాహ్ణేణ కృష్ణేన శతబాహునా॥ 3౮

గుల్మముల గిట్టలచేతను, రథములచేతను, వామనావతారమున విష్ణువుచేతను పరిశుద్ధురాలవగు ఓ భూదేవీ ! నీవు రత్నగర్భవు. నేను స్నానసమయమున నిన్ను శిరసావహించుచున్నాను. స్నానమునకేగు నన్ను అడుగడుగునను రక్షింపుము. ఓ భూదేవీ! నీవు ప్రళయకాలమున జలార్ణవమున నిమగ్నమై పెక్కు బాహుపులుకల వరాహమూర్తిచే నుద్ధరింపబడితివి. భూమి కామధేనువువలె సంతోషపరచును సస్యములను, ప్రాణులను ధరించును. .

48

మృత్తికే హనమే పాపం యున్మయాదుష్కృతంకృతమ్।

మృత్తికే బ్రహ్మదత్తాఽసి కాశ్యపేనాభిమన్త్రితా।

మృత్తికే దేహిమే పుష్టిం త్వయిసర్వం ప్రతిష్ఠితమ్॥

మృత్తికే ప్రతిష్ఠితే సర్వం తన్మేనిర్ణుదమృత్తికే।

తయా హతేనపాపేనగచ్ఛామి పరమాంగతిమ్॥ 3౯

ఓ భూదేవీ! నీవు పరమాత్మచే భూ రూపమున స్థాపింపబడితివి, కాశ్యపాదులచే స్నానసమయమున నభిమంత్రింపబడి వారి పాపముల పరిహరించితివి. తల్లీ నీ యందు చతుర్విధ ప్రాణివర్గము ప్రతిష్ఠింపబడినది. ఓ దేవీ! నీవు నా పాపములు తొలగించి, నాకు పుష్టినొసంగుము. ప్రాణులకాధారమగు తల్లీ! నా పాపము నంతటిని నశింపజేయుము. నీచే నా పాపము హరింపబడినచో నేను మోక్షమును పొందగలను. 3౯

ఓం జాతవేదసే సునవామ సోమ మరాతీయతో నిదహాతివేదః।
సనః పర్షదతిదుర్గాణి విశ్వా నావేవ సిన్ధుం దురితాఽత్యగ్నిః।
తా మగ్నిపర్ణాం తపసా జ్వలన్తీం వైరోచనీం కర్మఫలేషు జుష్టామ్
। దుర్గాం దేవీగ్ం. శరణ మహం ప్రపద్యే సుతరసి తరసే
నమః । అగ్నేత్వం పారయా నవ్యో అస్మాన్థ్సువస్తిభిరతి దుర్గాణి
విశ్వా । పూశ్చ పృథ్వీ బహులా న ఉర్వీ భవాతో కాయ
తనయాయశంయోః ॥ విశ్వాని నో దుర్గహా జాతవేద స్సిన్ధుం
న నావా దురితాఽతిపర్షి । అగ్నే అత్రివ న్మనసా

గృణానో ఽస్మాకం బోధ్యవితా తనూనామ్ । పృతన్యాజిత్వగ్ం.
సహమాన ముగ్ర ముగ్నిగ్ం. హువేమ పరమాత్పధస్థాత్ ।
సనః పర్షదతి దుర్గాణి విశ్వా క్షామద్దేవో అతిదురితా ఽత్యగ్నిః।
ప్రత్నోషిక మీడ్యో అధ్వరేషు సనాచ్చ హోతా నవ్యశ్చసత్సి ।
స్వాంచాగ్నే తనువం పిప్రయస్వాస్మభ్యం చ సౌభగ మాయజస్వ।
గోభి ర్జుష్ట మయుజో నిషిక్తం తవేన్ద్రవిష్ణో రనుసంచరేమ। నాకస్య
పృష్ఠ మభిసంవసానో వైష్ణవీం లోక ఇహ మాదయన్తామ్ ॥
గఁ ॥ ౨ ॥

ఓం కాత్యాయనాయ విద్మహే కన్యకుమారీ ధీమహి ।
తన్నోదుర్గిః ప్రచోదయాత్ ॥ 3॥

దేదీప్యమానురాలవగు ఓ కుమారీ ! నిన్ను హరి, హరబ్రహ్మేందుల కారాధ్య దేవతగ తెలిసికొనుచున్నాము. నీవు నీ జనకునకు భుక్తి ముక్తుల ప్రసాదించుదానవు. నీవు రాక్షసులకు కష్టముచేగాని గోచరించవు. అట్టి నీవు మమ్ము ధ్యానమునకు ప్రేరేపింపుము. 3౫

ఓం॑ తద్బ్ర9హ్మ । ఓం॑ తద్వా॒యుః । ఓం॑ తదా॒త్మా ।
ఓం తత్స॒త్యమ్ ।ఓం॑ తత్సర్వం॑। ఓం తత్పు॒ర్నో॒ర్నమః। ౧౫
అ॒న్తశ్చ॑రతి భూ॒తేషు॑ గు॒హాయా॑ం విశ్వమూ॒ర్తిషు।
త్వం యజ్ఞస్త్వం వష॒ట్కా॒ర స్త్వమిన్ద్ర9స్త్వగ్ం . రు॒ద్రస్త్వం
విష్ణుస్త్వం బ్రహ్మా॒త్వం॑ ప్ర॒జాప॑తిః ।
త్వంత॑దాప॒ ఆపో॒ జ్యోతీ॒రసో॒ఽమృత॑ం
బ్రహ్మా॒భూర్భు॒వస్సు॒వరో॑మ్ ॥ ౧౬

ఓంకారమే బ్రహ్మస్వరూపము. ఓంకారమే వాయుస్వరూపము. ఆత్మరూపము కూడ ఓంకారమే. ఆ ప్రణవమే సత్యస్వరూపము. సమస్తమునకు కారణస్వరూపము, తచ్ఛబ్దవాచ్యుడగు పరమాత్మయు ఓంకారమే. అట్టి ఓంకారమునకు నమస్కారము. ౧౫

విశ్వమునందలి ప్రాణులలో సర్వాంతర్యామిగనుండు ఆ పరమపురుషుడు హృదయముననుండును. ఓ భగవంతుడా ! నీవే యజ్ఞస్వరూపుడవు. వషట్కారమవు నీవే, ఇంద్రుడవు, విష్ణుడవు, రుద్రుడవు నీవే. నీవే ప్రజాపతివి. జలము, జ్యోతియు, రసము నీ రూపములే. అమృతరూపుడును నీవే. భూర్భువస్సర్లోక స్వరూపుడవు నీవే! నీవే ఓంకార స్వరూపుడవు. ౧౬

ఓం తద్బ్రహ్మ । ఓం తద్వాయుః । ఓం తదాత్మా ।
ఓం తత్సత్యమ్।ఓం తత్సర్వం। ఓం తత్పురోర్నమః। ౧౫
అన్తశ్చరతి భూతేషు గుహాయాం విశ్వమూర్తిషు।
త్వం యజ్ఞస్త్వం వషట్కార స్త్వమిన్ద్రస్త్వగ్ం . రుద్రస్త్వం
విష్ణుస్త్వం బ్రహ్మాత్వం ప్రజాపతిః ।
త్వంతదాప ఆపో జ్యోతీరసోఽమృతం
బ్రహ్మభూర్భు .వస్సువరోమ్ ॥ ౧౬

ఓంకారమే బ్రహ్మస్వరూపము. ఓంకారమే వాయుస్వరూపము. ఆత్మరూపము కూడ ఓంకారమే. ఆ ప్రణవమే సత్యస్వరూపము. సమస్తమునకు కారణస్వరూపము, తచ్ఛబ్దవాచ్యుడగు పరమాత్మయు ఓంకారమే. అట్టి ఓంకారమునకు నమస్కారము. ౧౩

విశ్వమునందరి ప్రాణులలో సర్వాంతర్యామిగనుండు ఆ పరమపురుషుడు హృదయముననుండును. ఓ భగవంతుడా ! నీవే యజ్ఞస్వరూపుడవు. వషట్కారమవు నీవే, ఇంద్రుడవు, విష్ణుడవు, రుద్రుడవు నీవే. నీవే ప్రజాపతివి. జలము, జ్యోతియు, రసము నీ రూపములే. అమృతరూపుడును నీవే. భూర్భువస్సర్లోక స్వరూపుడవు నీవే! నీవే ఓంకార స్వరూపుడవు. ౧౬

యాసాపద్మాసనస్థా విపులకటితటీపద్మ పత్రాయతాక్షీ । గంభీ
రావర్తనాభి స్తనభరణమితా శుభ్రవస్త్రోత్తరీయా॥

లక్ష్మీ ర్దివ్యైర్గజేంద్రైర్మణిగణఖచితై స్స్నాపితా హేమకుంభైః ని
త్యం సా పద్మహస్తా మమ వసతు గృహే సర్వమాంగల్యయుక్తా॥

తా|| శ్రీదేవి పద్మమున కూర్చుండియుండును. ఆ దేవి విస్తరించిన కటి (నడుము) ప్రదేశము కలది. పద్మపత్రములవలె విశాలమగు నేత్రములు కలది. నీటి సుడిగుండమువలె లోతగు నాభి కలది. ఆమె తన స్తనభారమున వంగి యుండును. ఆమె స్వచ్ఛమగు వస్త్రోత్తరీయసంయుక్త. దివ్యగజరాజములచే వివిధ మణిగణఖచితములగు కనకకుంభములచే అభిషే-కింపబడుచుండును. ఆమెకు హస్తములందు తామరపూలుండును. ఆమె సమస్తశుభములతో కూడియుండును (భక్తులగు వారి ననుగ్రహించును). అట్టి శ్రీలక్ష్మీదేవి సదా నా గృహమునందు స్థిరముగనుండుటకు , అనుగ్రహించుటకు ప్రార్థించెదను. .

వరాంకుశౌ పాశమభీతిముద్రాంకరైర్వహంతీం కమలాసనస్థామ్|
బాలార్కకోటి ప్రతిభాం త్రినేత్రాంభజేహమంబాం జగదీశ్వరీం–
తామ్॥ ౨౯

సర్వమంగళమాంగల్యే శివేసర్వార్థసాధకే |
శరణ్యే త్ర్యంబికే దేవి నారాయణి నమోస్తుతే॥ 30

మహాదేవ్యైచ విద్మహే| విష్ణు పత్న్యైచధీమహి| తన్నో లక్ష్మీ ప్రచోదయాత్॥

కాత్యాయను నాయ విద్మహే| కన్య కుమారి ధీమహి| తన్నో దుర్గిః ప్రచోదయాత్॥

తా|| జగదీశ్వరయగు శ్రీలక్ష్మీదేవి తన రెండు చేతులందు పాశమును, అంకుశమును ధరించి యుండును తక్కిన రెండుచేతులలో ఒకటి వరముద్రముతోను రెండవది అభయముద్రతోను ఒప్పుచుండును. ఆమెకమలమునందు కూర్చుండును. కోటి బాలసూర్యుల కాంతివంటి అనంతకాంతిగలది. ఆమెకు మూడు నేత్రములు. అట్టి అంబను నేను భజింతును. 29

తా|| శ్రీదేవి సర్వమంగళ స్వరూపము కలది. ఆమె శివా (శ్రీమాత శ్రీలక్ష్మీ, శ్రీసరస్వతీ ఉమాస్వరూపిణి). కాన ఇట శివా (పరమేశ్వరి) యనబడెను. ఆమె సర్వప్రయోజనములను సాధించగలది. ఆమె (నారాయణుని సోదరియని కలదు) త్రినేత్రములుకలది (లేక, త్ర్యంబకుడగు శివుని భార్య) అట్టి జగదీశ్వరిని - శరణము పొందుదును. 30

ఓం నిధ్నపతయే నమః | ఓం నిధ్నపతాన్తికాయ నమః|

ఓం ఊర్ధ్వా య నమః | ఓం ఊర్ధ్వలిఙ్గాయ నమః |

ఓం హిరణ్యాయ నమః | ఓం హిరణ్యలింగాయ నమః |

ఓం సువర్ణా య నమః | ఓం సువర్ణ లింగాయ నమః |

ఓం దివ్యాయ నమః | ఓం దివ్యలింగాయ నమః |

ఓం భవాయ నమః | ఓం భవలింగాయ నమః |

కుబేరరూపుడును, భక్తులకు సంపదల నొసంగుటకు సన్నిహితుడగు లింగ–మూర్తియగు పరమేశ్వరునకు నమస్కారము. స్వర్గాదిలోకములందు దేవతా–రూపమునను, లింగరూపమునను, దేవతలచే పూజింపబడు పరమేశ్వరునకు నమస్కారము. హిరణ్య రూపుడును, హిరణ్యలింగరూపుడగు పరమేశ్వ–రునకు నమస్కారము. రజితరూపుడును, రజితలింగరూపుడగు శివునకు నమస్కారము. స్వర్గసుఖరూపుడు, ఇంద్రాదులచే స్వర్గమున లింగరూపమున ప్రతిష్ఠితుడగు పరమేశ్వరునకు నమస్కారము. సంసార రూపుడును, లోకులచే పూజింపబడు శివరూపలింగాకారుడగు మహేశ్వరునకు నమస్కారము. ప్రళ–యకాలమున బ్రహ్మాండమును హింసించువాడును, లేక మహాసుఖవంతుడునగు లింగమూర్తియగు మహేశునకు నమస్కారము. కల్యాణమయుడు, కల్యాణ–దాయకుడగు మహేశునకు నమస్కారము. జ్యోతిరూపుడును, భూలోకమున ద్వాదశ జ్యోతిర్లింగ రూపుడుగనుండు మహేశునకు నమస్కారము.

64

ఓం శర్వాయ్తు నమః | ఓం శర్వలింగాయ్తు నమః |

ఓం శివాయ్తు నమః | ఓం శివలింగాయ్తు నమః |

ఓ జ్వలాయ్తు నమః | ఓం జ్వలలింగాయ్తు నమః |

ఓం ఆత్మాయ్తు నమః |ఓం ఆత్మలింగాయ్తు నమః |

ఓం పరమాయ్తు నమః | ఓం పరమలింగాయ్తు నమః |

ఏతథ్సోమస్య సూర్యస్యసర్వలిఙ్గగ్ స్థాపయ్తుతి పాణిమున్తర్ంపవిత్రం||

సకల ప్రాణుల హృదయమందాత్మ రూపుడుగ నుండువాడును, లింగ–రూపుడును అగు పరమేశ్వరునకు నమస్కారము. సర్వజగద్రక్షకుడును, మోక్షసామ్రాజ్యమున రమించువాడును సర్వజ్ఞత్వ లక్షణముగలిగి సర్వోత్కృ–ష్టుడగు పరమేశునకు నమస్కారము.

ఈ పరమేశ్వరలింగము సూర్య, చంద్రాది సమస్త దేవతలకు మూల కారణమై యొప్పుచున్నది. పాపులను పవిత్రమొనర్చునది. వేదమంత్రము లన్నియును అతనికి శరీరము అనగా అతడు వేదమయుడు. ఏమంత్రములచే లోకులు సువర్ణాదిరూపముల శివలింగముల ప్రతిష్ఠింతురు. ౪౦

సద్యోజాతం ప్రపద్యామి సద్యోజాతాయ వైనమోనమః ।
భవేభవేనాతి భవే భవస్వమామ్ । భవోద్భవాయనమః ॥ ౪౧

వామదేవాయనమోజ్యేష్ఠాయనమశ్శ్రేష్ఠాయ నమోరుద్రాయనమః
కాలాయనమః కలవికరణాయ నమో బలవికరణాయ నమో
బలాయ నమో బలప్రమథనాయ నమ స్సర్వభూత
దమనాయ నమో మనోన్మనాయనమః॥ ౪౨

పరమేశ్వరుని పశ్చిమముఖరూపమునకు సద్యోజాతమని పేరు. సద్యోజాత రూపుడగు పరమేశుని శరణుజొత్తును. ఓ సద్యోజాతా! నన్ను మాటిమాటికి జన్మించునట్లు చేయక తత్వజ్ఞానమునకై (మోక్షజ్ఞానమునకై) ప్రోత్సహిం-పుము. సంసారమునుండి యుద్ధరించు సద్యోజాతా! నీకు నమస్కారము. ౪౧

సుందరుడు, ప్రకాశించువాడును, జగదుత్పత్తికి పూర్వమునందువాడును, సర్వశ్రేష్ఠుడును, ప్రళయకాలమున రోదనమునకు కారణభూతుడును, కాల-రూపుడును, సుఖమును స్వీకరించువాడును, వివిధ జగత్కారకుడును, రాక్షసుల బలమును ధ్వంసమొనర్చువాడును, సర్వప్రాణులశిక్షించువాడును, సర్వజ్ఞుడును సర్వజ్ఞతముడునగు శివుని ఉత్తరముఖమునకు నమస్కారము. శివుని ఉత్తరముఖమునకు వామదేవమను పేరుగలదు. ౪౨

అఘోరేభ్యోఽథ ఘోరేభ్యో ఘోరఘోరతరేభ్యః ।

సర్వేభ్యస్సర్వశర్వేభ్యోనమస్తే అస్తురుద్రరూపేభ్యః ॥ ౮3

తత్పురుషాయ విద్మహే మహాదేవాయధీమహి ।

తన్నోరుద్రః ప్రచోదయాత్ ॥ ౮౪

పరమేశ్వరుని దక్షిణముఖమునకు అఘోరమనిపేరు. అతని ఆకారములు కొన్ని శాన్తములు, మఱికొన్ని రాజసములు భయంకరములు. ఇక కొన్ని తామసములగుటచే ఘోరతరములు ఓ పరమేశ్వరా ! నీ సాత్త్వికా, రాజసతామసములగు రుద్రరూపములకు సర్వదేశములందును, సర్వకాలములందును నమస్కారము. ౮3

పూర్వవక్త్రమునకు తత్పురుషుడని పేరు. గురుముఖమునను, శాస్త్రములవలనను, ఆ శివుని పూర్వముఖరూపుడగు తత్పురుష దేవుని తెలిపికొనుచున్నాము. ఆ తత్పురుష దేవుని ధ్యానించుటకతడు మాకు ధ్యాన, జ్ఞానములకు ప్రేరణకల్గించుగాక. ౮౪

పర్యాప్తా్యా అనంతరాయాయుసర్వస్తోమోతి రాత్ర ఉత్తమ మహర్భవతి

సర్వస్యాప్త్యై సర్వస్య జిత్యై సర్వమేవ తేనాప్నోతిసర్వంజయతి।
౪౭

నమోహిరణ్యబాహవే హిరణ్యవర్ణాయ

హిరణ్యరూపాయ హిరణ్యపతయేఽమ్బికాపతయ

ఉమాపతయే పశుపతయే నమోనమః॥ ౪౮

సర్వవ్యాపకుడు సర్వమునకు ప్రభువగు విష్ణువును పూజించుదినమే శ్రేష్ఠ–దినము. విష్ణుకీర్తనము సకలాభీష్టముల నొసంగును. సకల కష్టములనుండి జయమును కల్గించును. సర్వత్ర విజయమును సిద్ధింపజేయును. ౪

బ్రహ్మాది స్తంభపర్యంతమున కధిపతియు, పార్వతీపతియు, తేజోమయు–డును. హిరణ్యశరీరుడును, దుర్లభములగు వేదాక్షరముల కుత్పత్తిరూపుడు, ఉమాపతియునగు హిరణ్యబాహువునకు నమస్కారము. ౫

ఋతగ్ . సత్యం పరంబ్రహ్మ పురుషం కృష్ణపిఙ్గలం ।

ఊర్ధ్వరేతం విరూపాక్షం విశ్వరూపాయ్యువై నమోనమః ॥ ౯౯

సర్వోవై రుద్రస్తస్మైరుద్రాయ్యు నమో అస్తు ।

పురుషోవైరుద్రస్సన్మహో నమోనమః ॥ ౧౦

పరబ్రహ్మ వ్యావహారిక, పారమార్థిక సత్యరూపుడు, అట్టి పరబ్రహ్మ భక్తుల ననుగ్రహించుటకై ఉమామహేశ్వరాత్మకుడగుచున్నాడు. అతని దక్షిణ భాగము స్వర్ణచ్ఛాయతో భాసించును. పరమేశ్వరుడు యోగముచే జితేంద్రియుడు త్రినేత్రుడు జగత్కారణుడు అట్టి పరమేశ్వరునకు నమస్కారము. ౪౯

ఏ పార్వతీపతి సర్వప్రాణుల హృదయమున వసించుచున్నాడో, ఎవడు జడాత్మకమగు ప్రకృతికంటె అతీతుడో ఎవడు సద్రూపతేజోమయుడో అట్టి రుద్రునకు నమస్కారము. ౫౦

విశ్వం భూతం భువనం చిత్రం బహుధాజాతంజాయమానంచయత్।

సర్వోహ్యేష రుద్రస్తస్మై రుద్రాయ నమో అస్తు ॥ ౫౧

కద్రుద్రాయ ప్రచేతసే మీఢుష్టమాయతవ్యసే ।

వోచేమశ న్తమగ్ .హ్యదే ।

సర్వోహ్యేషరుద్రస్తస్మై రుద్రాయ నమో అస్తు ॥ ౫౨

జడాత్మకమగు విశ్వము చేతనరూపమగు భూతము, చేతనాచేతనరూపమైఉద-
యించి నదియు, ఉదయించబోవునదియగు ప్రపంచమంతయు విశ్వాత్మకుడగు
ఆ శివుడే అట్టి పరమేశ్వరునకు నమస్కారము. ౫౧

ప్రశస్తుడగు రుద్రునకు నమస్కారము. అందుత్తమ జ్ఞానయుక్తుడు, భక్తుల
కభీష్టముల వర్షించువాడు స్తుతింపదగినవాడు, సర్వహృదయముల వసించువాడు
మిక్కిలి సుఖకరుడు. సర్వమయుడు అయినట్టి రుద్రుని ప్రశంసింతుము. ౫౨

విశ్వం భూతం భువనం చిత్రం బహుధాజాతంజాయమానంచయత్।

సర్వోహ్యేష రుద్రస్తస్మై రుద్రాయ నమో అస్తు ॥ ౫౧

కద్రుద్రాయ ప్రచేతసే మీఢుష్టమాయతవ్యసే ।

వోచేమశంతమగ్ం హృదే ।

సర్వోహ్యేషరుద్రస్తస్మై రుద్రాయ నమో అస్తు ॥ ౫౨

జడాత్మకమగు విశ్వము చేతనరూపమగు భూతమ, చేతనాచేతనరూపమైఉద-
యించి నదియు, ఉదయించబోవునదియగు ప్రపంచమంతయు విశ్వాత్మకుడగు
ఆ శివుడే అట్టి పరమేశ్వరునకు నమస్కారము. ౫౧

ప్రశస్తుడగు రుద్రునకు నమస్కారము. అందుత్తమ జ్ఞానయుక్తుడు, భక్తుల
కభీష్టముల వర్షించువాడు స్తుతింపదగినవాడు, సర్వహృదయముల వసించువాగు
మిక్కిలి సుఖకరుడు. సర్వమయుడు అయినట్టి రుద్రుని ప్రశంసింతుము. ౫౨

యో వేదాదౌ స్వరః ప్రోక్తో వేదాన్తే చ ప్రతిష్ఠితః । తస్య ప్రకృతీ లీనస్య యః పరస్స మహేశ్వరః ॥

మంత్రపుష్పం సమాప్తం.

శ్రీ శ్రీ శ్రీ



చండీసప్తశతి శతన్నవరాత్రపూజాకల్పము

సప్తశతీమూల ఆంధ్రతాత్పర్య, దకారాది దుర్గాసహస్రనామ, దుర్గాఅష్టో-త్తరశతనామ, దుర్గాత్రిశతీనామ, హోమవిధాన, దుర్గాసుప్రభాత, మంగళాష్టక-యుక్తముగా, శ్రీమహాదుర్గా, శ్రీమహాకాళీ, శ్రీమహాలక్ష్మీ, శ్రీమహాసరస్వతీ, పంచరంగుల చిత్రములు, నాలుగుయంత్రములతో క్యాలికోబైండు చేయబడి అమ్మవారి బహువర్ణ ముఖచిత్రముతో అలంకరింపబడినది. సుమారు 296 పేజీలు.

వెల. రూ. 75-00 తపాలాఖర్చులు అదనము.

శ్రీరామా పబ్లిషర్స్

పబ్లికేషన్స్ ఫ్యామిలీ ట్రస్ట్

15-1-513, సిద్ధిఅంబర్ బజార్

హైదరాబాదు-500 012

Re. 3-00

Price Rs. 5.00

శ్రీరామా పబ్లిషర్స్

15-1-513, సిద్ధిఅంబర్ బజార్
హైదరాబాదు-500 012

Rs. 9-00